


# ఈనాడు


## సూర్యాపేట

# SPECIAL CAMP ACTVITIES - 2019-20











ఈనాడు
సూర్యాపేట
సోమవారం 17 ఫిబ్రవరి 2020 12 పేజీలు

## కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ సేవలు

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: గోపాలపురం గ్రామంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఆదివారం మూడో రోజు కొనసాగింది. ప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. గ్రామంలో పూడిన మురుగు కాల్వలను తీశారు. ఎస్సీ కాలనీలో రోడ్ల వెంట ఉన్న కంపచెట్లను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భీమార్జున్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి ఎం శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
సూర్యాపేట
బుధవారం 19 ఫిబ్రవరి 2020 12 పేజీలు

# ప్లాస్టిక్‌తో ప్రకృతి వైపరీత్యాలు

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వల్ల అనేక ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి భీమార్జున్‌రెడ్డి అన్నారు. గోపాలపురంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా మంగళవారం వీధుల్లో ఉన్న ప్లాస్టిక్‌ను సేకరించారు. సర్పంచి శాసనాల నాగసైదయ్య, కార్యదర్శి శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంలో రూపొందించిన పోస్టర్‌లను వ్యాపార సముదాయాల వద్ద గోడలపై



గోపాలపురంలో సేకరించిన ప్లాస్టిక్‌తో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

ఈనాడు
సూర్యాపేట
గురువారం 20 ఫిబ్రవరి 2020 12 పేజీలు

గురువారం 20 ఫిబ్రవరి 2020

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కుటుంబ సర్వే

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం): గోపాలపురం గ్రామంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన శీతాకాల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా బుధవారం ఇంటింటి సర్వే చేశారు.

ఈనాడు
సూర్యాపేట
శుక్రవారం 21 ఫిబ్రవరి 2020 16 పేజీలు

## సామాజిక సేవలో యువత ముందుండాలి

గోపాలపురం (హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు యువత ముందుండాలని స్వాతంత్ర్య సమరయోధుడు కోటిరెడ్డి, ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాసులు అన్నారు. గోపాలపురం గ్రామంలో వారం రోజులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. విద్యార్థులు మానసికంగా బలంగా ఉంటే దేన్నైనా సాధించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎం భీమార్జున్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో మేము సైతం

## గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా కార్యక్రమాలు

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న విషయాలను తెలుసుకునేందుకు, గ్రామాల్లో సేవ చేసేందుకు జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఎన్ఎస్ఎస్‌లో చేరిన విద్యార్థులు తరగతిలోని పాఠ్యాంశాలను చదవడమే కాకుండా సమాజంలో నెలకొన్న రుగ్మతలను తెలుసుకొని వాటి నిర్మూలించేందుకు అడుగులు వేస్తున్నారు. హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శీతాకాల శిబిరంలో భాగంగా మండలంలోని గోపాలపురంలో ఆరు రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని, మూఢ నమ్మకాలు, స్వచ్ఛతపై వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషిచేశారు.

### వారం రోజులు గ్రామీణులతో మమేకం

ఏటా ఎంపిక చేసిన గ్రామాల్లో వారం రోజుల పాటు శీతాకాల శిబిరం నిర్వహించటం ఎన్ఎస్ఎస్‌లో భాగం. వరుసగా మూడో సంవత్సరం హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గోపాలపురం గ్రామాన్ని ఎంపిక చేసుకొని శిబిరం నిర్వహించారు. గ్రామంలో శ్రమదానం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల పేరుతో వీధులు, మురుగు కాల్వలను శుభ్రపరిచారు. పాఠశాల, ఇతర ప్రాంతాల్లో చెత్తా చెదారాలు తొలగించారు. రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చారు. హరితహారం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, బాలిక సంరక్షణ, మూఢ నమ్మకాలు, నిరక్షరాస్యత నిర్మూలన తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



గోపాలపురంలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ పథకాలు, రాయితీలు ఎవరెవరికి అందుతున్నాయో తెలుసుకొని నివేదిక తయారు చేశారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన వాలంటీర్ల మనోగతం వారి మాటల్లో..

### సామాజిక రుగ్మతలపై చైతన్యం

-జి.బాలసైదులు, బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థి



గ్రామాల్లో ఉన్న సామాజిక రుగ్మతలను తెలుసుకొని వాటి నిర్మూలనకు కృషిచేశాం. బాల్య వివాహాలు, బాల కార్మికులు, మూఢ నమ్మకాలు, మద్యపాన, ధూమపాన నిషేధం కోసం ప్రజలను చైతన్యపరిచాం. గ్రామీణ యువత చొరవ చూపితే సామాజిక రుగ్మతలు తొలగిపోయే అవకాశాలు ఉన్నాయి.

### హరితహారంపై అవగాహన

-కె.భార్గవచారి, బీఎస్సీ తృతీయ సంవత్సరం



అడవుల విస్తీర్ణం తగ్గడంతో భూతాపం పెరుగుతోంది. అతివృష్టి, అనావృష్టి వల్ల సకాలంలో వర్షాలు కురవడం లేదు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలి. మొక్కల పెంపకం, వాటి ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించాం.

### ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛభారత్‌పై ప్రచారం

- ఎం శిరీష, బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని



గ్రామాల్లో ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాం. ప్లాస్టిక్ వాడకం వల్ల తలెత్తే కాలుష్యం గురించి గ్రామస్థులకు తెలియజేశాం. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వివరించాం. ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించాం.

### సామాజిక బాధ్యతలను గుర్తించాం

- ఎం.ఉమ, బీఏ తృతీయ సంవత్సరం



ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో పాల్గొనడం వల్ల సామాజిక బాధ్యతలేమిటో గుర్తించాం. గ్రామంలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించగలిగే వాటిని చేశాం. గ్రామీణులతో కలిసి ఉండటం వల్ల చాలా విషయాలు తెలుసుకున్నాం. మా వంతుగా గ్రామాల్లో సేవ చేయడం సంతృప్తిగా ఉంది.

### సామాజిక అంశాలపై అవగాహన

- ఎం భీమార్జున్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి



విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన, సామాజిక బాధ్యతలను శీతాకాల శిబిరాల్లో విద్యార్థులకు వివరిస్తున్నాం. వీటితో విద్యార్థుల్లో సేవా భావం పెంపొందుతోంది. ఎదుటి వారికి సహాయం చేయడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలనే ఆలోచన వారిలో కలుగుతోంది. ప్రజా సమస్యలు తెలుసుకొని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు